తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP



# హరీష్‌రావు డ్రామాలు కట్టిపెట్టు

## ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

### రుణమాఫీ చేసి తీరుతాం.. నీ రాజీనామాను తీసుకుంటాం హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,ఏప్రిల్26:
పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల

మిగతా 2లో..

## కాంగ్రెస్ నుంచి కడియంకు డబ్బులు

### మందకృష్ణ మాదిగా ఆరోపణలు

**హైదరాబాద్,ఏప్రిల్26:**
బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ మారిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నుంచి కడియంకు భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. అవినీతితో వందల కోట్లు సంపాదించారని విమర్శించారు. ఆ సొమ్ముతో తన కూతురు కడియం కావ్యను లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకోవడానికి ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు ఇవ్వబోతున్నాడని చెప్పారు. కూతురికోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టనున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతిపరుడైన కడియంను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుమార్తె కడియం కావ్య కోసం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ ఇచ్చినప్పటికీ.. దానిని కాదని హస్తం పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. దీంతో వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ అధినేత కేసీఆర్.. సుధీర్ మాదిగను ప్రకటించారు.



# కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

## హిందు సంస్కారం తెలియని వ్యక్తి కిషన్ రెడ్డి

### మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్26:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేళ అధికార ప్రతిపక్ష నాయకులు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హిందు సంస్కారం తెలియని వ్యక్తి కిషన్ రెడ్డి అన్నారు. ఇక్కడి వాళ్ళను చేసుకున్నాక.. సోనియాగాంధీ ఇక్కడి మనిషి అయ్యిందన్నారు. దేశ సంస్కారం తెలియని వ్యక్తి కేంద్ర మంత్రి అవ్వడం అవమానకరమని దుయ్యబట్టారు. మొదటి దశ ఎన్నికల తర్వాత ప్రధాని హోదాలో ఉన్న ఆయన గౌరవం లేకుండా మట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గుడిలో ఉండే దేవుణ్ణి రోడ్డు మీదకు తెచ్చారన్నారు. కిషన్ రెడ్డిని హనుమాన్ చాలీసా చూడకుండా చదవమని చెప్పారు. పదేళ్లు పని చేయించుకుని సిరిసిల్ల చేనేతలకు డబ్బులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల

# చేవెళ్ల .. 'సంకల్ప పత్రం'

## చేవెళ్ల మేనిఫెస్టోను విడుదల చేసిన కొండా

## అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని భరోసా



**చేవెళ్ల,ఏప్రిల్26:** చేవెళ్ల లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా.. ఆయన చేవెళ్ల ప్రాంతానికి ప్రత్యేకంగా ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించి శుక్రవారం విడుదల చేశారు. తనను గెలిపించడం ద్వారా.. నియోజకవర్గ ప్రజలకు రాబోయే ఐదేళ్లలో చేయనున్న పనులను సంకల్ప పత్రం పేరిట ప్రజల ముందుకు తీసుకొచ్చారు. చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మండలం అజీజ్ నగర్లోని బీజేపీ కార్యాలయంలో ఆయన ఈ సంకల్ప పత్రాన్ని మీడియాకు వివరించారు. చేవెళ్లను దేశంలో అత్యుత్తమ పార్లమెంట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం కోసం ఈ సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

## మరో రికార్డు సృష్టించిన మల్కాజిగిరి నియోజకవర్గం

### లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 నామినేషన్లు

హైదరాబాద్,ఏప్రిల్26:
దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవం-గమైన మల్కాజిగిరి మరో రికార్డు సృష్టించింది. రాష్ట్రంలో ఈనెల 25న నామినేషన్ల ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించి 893 మంది అభ్యర్థులు 1488 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నేడు కొనసాగుతోంది. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 మంది అభ్యర్థులు 177 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రాజధాని పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలు

# హరీష్‌రావు డ్రామాలు కట్టిపెట్టు

స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హోం మత్రినే సెక్రటేరియట్ లోకి రానివ్వలేదని ఆరోపించారు హరీశ్ కు దమ్ముంటే మెదక్ లో డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు. కామెన్ సెన్స్ లేకుండా 10 ఏండ్లు పాలించారని విమర్శించారు. కేసీఆర్ ది నోరా మోరా మానసికంగా ఇబ్బందికి గురయ్యి మాట్లాడుతున్నారని విమర్శించారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.



## మరో రికార్డు సృష్టించిన మల్కాజిగిరి నియోజకవర్గం

అయ్యాయి. మల్కాజిగిరి ఎంపీ స్థానానికి చివరి రోజు **61** మంది అభ్యర్థుల **91** సెట్ల నామినేషన్లు అందజేశారు. ఇందులో ఇన్ని నామినేషన్లు తిరస్కరించబడతాయో కాసేపట్లో తేలనుంది.మల్కాజిగిరి స్థానంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరఫున పట్నం సునీతారెడ్డి బరిలోకి దిగారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని ఇక్కడ కూడా తప్పకుండా గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేస్తురు. అదే స్థాయిలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచి ఎంపీ అయిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.మరోవైపు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇప్పటికే భారీ బహిరంగ సభ పెట్టారు. దేశ ప్రధాని మోదీ కూడా ప్రచారానికి హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పక్కా లోకల్ అంటూ.. మిగితా అభ్యర్థులకు ఈ నియోజకవర్గానికి సంబంధం లేదని చెబుతున్నారు. గెలిచిన ఓడిన ప్రజలతో ఉండేది తానే అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు.

# కేసీఆర్ నియమించిన బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

పాపంతోనే చేనేతలు ఆత్మహత్యలు జరుగుతున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులు ఇచ్చామని తెలిపారు. పాత బకాయిలు మేము ఇస్తున్నాం.. పైగా మమ్మల్ని ప్రశ్నిస్తున్నారన్నారు.నేతన్నల పట్ల తమకు సానుభూతి ఉందని పేర్కొన్నారు. ధైర్యం ఇవ్వాల్సింది పోయి.. బీఆర్ఎస్ నేతన్నలను ఆత్మహత్యలకు ప్రోత్సహిస్తుందని విమర్శించారు. హాస్టల్ పిల్లలకు అవసరం అయ్యే అన్ని వస్త్రాలు తామే కొంటామని.. విద్యార్థులు అధైర్య పడొద్దని స్పష్టం చేశారు. వస్త్ర రంగంపై జీఎస్టీ (%స్త్రర్%) వేసింది బీజేపీ కాదా.? బండి సంజయ్ సమదానం చెప్పాలి.. అని ప్రశ్నించారు. చేనేతలకు కేంద్రం ఏం చేసిందో చెప్పాలన్నారు. సిరిసిల్లలో సమస్యలకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. బీజేపీ కారణమా..? నాలుగు నెలల క్రితం అధి,కారంలోకి వచ్చిన మేమా..? అని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి కాబోయే మాజీ మంత్రి అని విమర్శించారు.

# చేవెళ్ల.. ‘సంకల్ప పత్రం’

అత్యంత వైవిధ్యత కలిగిన చేవెళ్ల నియోజకవర్గంలో 29 లక్షల మంది విభిన్న కులాలు, మతాలు, భాషా బేధాలు కలిగిన వారు ఉన్నారని ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు అనుగుణంగా తన సంకల్ప పత్రాన్ని రూపొందించినట్లు కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.ఎంపీగా ఈ ప్రాంతానికి విద్య, వైద్యంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. కేంద్ర నిధులతో విద్య, వైద్యం కల్పించడంతోపాటు ప్రైవేట్ స్కూలు, ఆసుపత్రిలో విషయంలో నియంత్రణ చర్యలు చేపడతానన్నారు. గోవా తరహాలో కమ్యూనిటీ స్కూల్స్ తీసుకొచ్చి అధిక ఫీజుల భారం లేకుండా చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు. చేవెళ్ల ప్రాంత యువతను వేధిస్తున్న అతి ప్రధాన సమస్య నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. భారీ పెట్టుబడులు తీసుకురావడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో శిక్షణను ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేస్తానన్నారు. తమ గ్రామంలోనే ఉంటూ ఉపాధి పొందే అవకాశాన్ని ఇక్కడ యువకులకు అందిస్తానన్నారు. తాండూరు కందిపప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ తీసుకురావడంలో తానే ముఖ్య పాత్ర పోషించానని ఆయన చెప్పారు. స్థానికంగా పండే పంటలకు అధిక ధరలు దక్కేలా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన సంకల్ప పత్రంలో పేర్కొన్నారు. చేవెళ్లను నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిల్లెట్స్ హబ్ గా తీర్చి దిద్దుతానని ఆయన చెప్పారు.కేంద్ర నిధులతో పాలమూరు %-% రంగారెడ్డి.. చేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు %-% రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆ నిధులతో కృష్ణా జలాలను జూరాల నుండి నేరుగా తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు మళ్లించేందుకు కృషి చేస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రాణహిత చేవెళ్ల పథకం రద్దు చేయడం ద్వారా వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుతో మన ప్రాంతానికి ఎలాంటి లాభం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన బీఆర్ఎస్□కు ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అంత్యోదయ స్ఫూర్తితో తాను ఎంపీగా ఎన్నికైన వెంటనే చేవెళ్ల ప్రాంతంలోని అర్హులందరికీ ఇండ్లు, జీవనోపాధి కోసం లోన్లు కల్పిస్తానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంకల్ప పత్రంలో పేర్కొన్నారు. అంత్యోదయ విధానంలో లాగా తక్కువ స్థాయి నుండి పెద్ద మొత్తంలో నిధులను కేటాయిస్తానన్నారు. ఆయుష్మాన్ భారత్, ఫసల్ బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను చివిలో ప్రజలకు అందేలా చూస్తానని కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ మ-రోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దు అవుతాయి అన్న ప్రతిపక్షాల విమర్శలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిప్పి కొట్టారు. అంబేద్కర్ చెప్పిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్నారని ఆయన గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కేవలం మతపరమైన రిజర్వేషన్లను మాత్రమే ఎత్తివేస్తుందని.. వాటి ద్వారా ఓబీసి, ఎస్సీ, ఎస్టి వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు. సంకల్ప పత్రం విడుదల కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ అంజన్ కుమార్ గౌడ్, స్పోక్ పర్సన్స్ సునీత రెడ్డి, వీరేందర్ గౌడ్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పంజర్ల ప్రకాష్, చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, చేవెళ్ల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ రాజవర్ధన్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ అమరేందర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు మధుసూదన్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెళ్లి గుర్తు లేకుండా చేసిన సమంత

తన జీవితంలో పెళ్లి తాలుకూ గుర్తులు లేకుండా చేయాలని ఫిక్సయ్యింది స్టార్ హీరోయిన్ సమంత. సోషల్ మీడియాలో తన పేరులో నుంచి అక్కినేని ఇంటి పేరును తొలగించడంతో మొదలైన ఈ చర్యలు..ఇప్పుడు పెళ్లి గౌన్ రీ డిజైనింగ్ చేసుకునే దాకా వెళ్లాయి. రీసెంట్ గా తన పెళ్లి గౌన్ లో మార్పులు చేయించుకుని తిరిగి కుట్టించుకుంది సమంత. దీంతో పెళ్లి రోజు వేసుకున్న దుస్తుల గుర్తులు కూడా ఆమె చెరిపేసినట్లయింది. నాగ చైతన్యను పెళ్లి చేసుకున్న సమంత ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో విడిపోయింది. విడాకుల టైమ్ లో తన గురించి వచ్చిన అనేక వార్తలు ఇబ్బంది పెట్టాయని చెప్పుకుంది సమంత. రీసెంట్ గా ముంబైలో జరిగిన ఎల్లే సస్టైయినబిలిటీ అవార్డ్స్ లో సమంత ఈ డిజైన్ మార్చుకున్న పెళ్లి గౌనుతోనే కనిపించింది. ఫొటో షూట్స్ కు ఫోజులిచ్చింది.

## ఎస్ కేఎస్ క్రియేషన్స్ కొత్త సినిమా ప్రారంభం

ఎస్ కేఎస్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న కొత్త సినిమా ఇవాళ హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హ్యూమన్ వ్యాల్యూస్ ఉన్న ఎమోషనల్ లవ్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ చిత్రాన్ని రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ నిర్మిస్తున్నారు. మురళీ అలకపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి ఆంజనేయులు జక్క ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవ ముహూర్తపు సన్నివేశానికి దేవుడి పటాలపై సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా నిర్మాత రాహుల్ శ్రీవాత్సవ్ ఐయ్యర్ ఎన్ మాట్లాడుతూ - ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నాం. మూడు పాత్రల మధ్య సాగే టీనేజ్ లవ్ స్టోరీ ఇది. మే రెండో వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి జూన్ జూలైలో చిత్రీకరణ కంప్లీట్ చేయాలనుకుంటున్నాం. ఆగస్టు లేదా సెప్టెంబర్ లో సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.



## ఓటీటీలో మొదలైన "టిల్లు" సందడి

రీసెంట్ టాలీవుడ్ బ్లాక్ బస్టర్ టిల్లు స్క్వేర్ సినిమా ఓటీటీ లో సందడి చేస్తోంది. ఈ సినిమా శుక్రవారం నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు వచ్చింది. తెలుగు సహా తమిళ, మలయాళ,



కన్నడ, హిందీలో టిల్లు స్క్వేర్ అందుబాటులో ఉంది. గత నెల 29వ తేదీన రిలీజైన టిల్లు స్క్వేర్ బాక్సాఫీస్ దగ్గర దాదాపు 125 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది. యూఎస్ లో 3 మిలియన్ కలెక్షన్స్ అందుకుంది. మహేశ్ లాంటి స్టార్ హీరో చేసిన గుంటూరు కారం సినిమా సాధించలేని 3 మిలియన్ ఫీట్ ను టిల్లు స్క్వేర్ చేయడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో దర్శకుడు మల్లిక్ రామ్ రూపొందించారు. సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వరన్, నేహా శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్ అవుతోంది.

## మే 10 రిలీజ్ అవుతున్న సత్యదేవ్ 'కృష్ణమ్మ'

సత్యదేవ్ హీరోగా నటించిన 'కృష్ణమ్మ' సినిమా రిలీజ్ కు రెడీ అయ్యింది. ఈ సినిమాను మే 10న విడుదల చేయబోతున్నారు. 'కృష్ణమ్మ' చిత్రానికి వి.వి.గోపాలకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పణలో అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కృష్ణ కొమ్మలపాటి ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ సినిమాను విడుదల చేస్తుండటం విశేషం. 'కృష్ణమ్మ' సినిమాలో సత్యదేవ్‌కి జోడీగా అతీరారాజ్ నటించారు. లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘుకుంచె, నందగోపాల్ కీలక పాత్రల్లో నటించారు. సత్యదేవ్‌ని సరికొత్త కోణంలో ఆవిష్కరించే చిత్రంగా 'కృష్ణమ్మ' నిలవనుంది. ఈ సినిమాకు సంగీతం – కాల భైరవ, సినిమాటోగ్రఫీ – సన్నీ కూరపాటి



## విజయ్ దేవరకొండకు స్పెషల్ మూవీగా 'వీడీ 12'


స్టార్ హీరో విజయ్ దేవరకొండ కెరీర్ లో ఇప్పటిదాకా అర్జున్ రెడ్డి, గీత గోవిందం, పెళ్లి చూపులు..ఈ మూడు సినిమాల గురించి ప్రముఖంగా చెబుతుంటారు. వీటిలో అర్జున్ రెడ్డి విజయ్ కు ఓ బెంచ్ మార్క్ మూవీ. ఇప్పుడు అలాంటి మరో ప్రయత్నమే తన కొత్త ప్రాజెక్ట్ తో విజయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ దర్శకుడు గౌతమ్ తిన్ననూరి సితార ఎంటర్ టైన్ మెంట్స్ కాంబోలో తెరకెక్కుతున్న సినిమా గురించి నెట్టింట వైరల్ అవుతున్న వార్తలు ఇదే విషయాన్ని చెబుతున్నాయి. వీడీ 12 వర్కింగ్ టైటిల్ తో పిలుస్తున్న ఈ సినిమా స్పై థ్రిల్లర్ కథతో రూపొందనుంది. ఈ సినిమాకు అనిరుధ్ మ్యూజిక్ ఇస్తున్నారు. ఇంత స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఉన్నా ఆయనతో కేవలం బీజీఎం చేయిస్తున్నారట. వీడీ 12లో పాటలు ఉండకపోవచ్చని టాక్ వినిపిస్తోంది. ఒక హాలీవుడ్ మూవీలా సీరియస్ టెంపోలో సినిమా వెళుతుందట. సీరియస్ ఎమోషన్స్ చూపించడంలో విజయ్ దిట్ట. కాబట్టి ఈ కథ ఆడియెన్స్ కు కనెక్ట్ అయితే విజయ్ కు మరో అర్జున్ రెడ్డి లాంటి గుర్తుండిపోయే సినిమా దక్కడం ఖాయం.



## లేడీ డైరెక్టర్ తో తేజ సజ్జ సినిమా

యంగ్ హీరో తేజ సజ్జ హనుమాన్ సూపర్ సక్సెస్ తో పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్నారు. ఈ యంగ్ హీరో ప్రస్తుతం మిరాయ్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా కూడా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వస్తోంది. ఈలోగా మరో కొత్త ప్రాజెక్ట్ కూడా సెట్ చేసుకున్నాడు తేజ సజ్జ. దర్శకురాలు నందిని రెడ్డితో ఓ సినిమా చేసేందుకు తేజ సజ్జ అంగీకరించాడని తెలుస్తోంది. వీరి కాంబోలో గతంలో బేబి సినిమా వచ్చింది. బేబి సినిమా హీరోయిన్ సమంత క్యారెక్టర్ ఓరియెంటెడ్ గా సాగుతుంది. ఆ కథలో మనవడి క్యారెక్టర్ లో తేజ సజ్జ నటించారు. ఇప్పుడు ఫుల్ లెంగ్త్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ లో నందిని దర్శకత్వంలో తేజ సజ్జ మూవీ చేయబోతున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్ మెంట్ త్వరలో రానుంది. ఈ యంగ్ హీరో మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ సెట్ చేసుకునే ప్రయత్నంలో ఉన్నాడు.





## శివ శక్తిగా మారిన తమన్నా

శివుడి ఆరాధనకే అంకితమైన మహిళల్ని శివ శక్తి అని పిలుస్తారు. ఓదెల 2 సినిమా కోసం ఆ భక్తురాలి గెటప్ లోకి హీరోయిన్ తమన్నా మారిపోయింది. సంపత్ నంది నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు అశోక్ తేజ రూపొందిస్తున్నారు. తమన్నాతో పాటు హెబా పటేల్, వశిష్ట ఎన్ సింహా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓదెల 2 సినిమా సెకండ్ షెడ్యూల్ తాజాగా ప్రారంభించుకుంది. ఓదెలలోని మల్లికార్జున స్వామి దేవాలయం, ఆ పరిసరాల్లో చిత్రీకరణ జరుపుతున్నారు. శివ శక్తి రూపంలోకి తమన్నా మారిపోయిన వీడియోను ఈ సందర్భంగా చిత్ర బృందం రిలీజ్ చేశారు. తమన్నా కెరీర్ లో ఓదెల 2 ఓ స్పెషల్ మూవీ కానుందని ఈ వీడియోతో తెలుస్తోంది.



## 'సలార్ 2'లో కియారా లేదట..!

ప్రభాస్ భారీ పాన్ ఇండియా మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ సలార్ 2 త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ఈ సినిమాలో శృతి హాసన్ హీరోయిన్ కాగా..ఓ స్పెషల్ సాంగ్ కోసం హీరోయిన్ కియారా అద్వానీని టీమ్ అప్రోచ్ అయినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తల్లో నిజం లేదని క్లారిటీ వస్తోంది. సలార్ 2 కోసం కియారాను ఎవరూ అప్రోచ్ కాలేదట. ఆమె ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ చేయడం లేదు. దీంతో ప్రభాస్, కియారా జోడిని తెరపై చూసే అవకాశం ఇప్పట్లో లేనట్లే అనుకోవాలి. సలార్ 2 శౌర్యాంగ పర్వ సినిమాను మొదటి మూవీ సలార్ సీజ్ ఫైర్ కంటే గ్రాండ్ గా తెరకెక్కించనున్నారు. హొంబలే ఫిలింస్ లో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను రూపొందిస్తున్నాడు. ప్రభాస్ ప్రస్తుతం సలార్ 2తో పాటు రాజా సాబ్, కల్కి 2898 ఎడి మూవీస్ చేస్తున్నాడు. కియారా అద్వానీ రామ్ చరణ్ సరసన గేమ్ ఛేంజర్ లో నటిస్తోంది.

## ఢిల్లీలో మోడీ ఉంటేనే దేశం సురక్షితం

– బిజెపి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్
– పలు గ్రామాల్లో విస్తృతంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం
– పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

**యాచారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పదేళ్లుగా బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిర్వహించిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే మరోసారి బిజెపి అధికారంలోకి రావలసిన ఆవశ్యకతను గురించి బిజెపి పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బూర నర్సయ్య గౌడ్ శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో మొండి గౌరెల్లి, నల్లవెల్లి, చింతపట్ల, మాల్, మేడిపల్లి, నందివనపర్తి, యాచారం గ్రామాలలో విస్తృతంగా వేగవంతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. గతంలో నిధులు ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వద్దనుకోవాలని ఈ క్రమంలో ప్రజలు బిజెపిని గెలిపించాలన్నారు. దేశంలో మోడీ ఉంటేనే ప్రజల సురక్షితమని భువనగిరిలో బూర ఉంటేనే ప్రజల సురక్షితమని అన్నారు. అందుకే మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య భాష, మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మేకల యాదగిరి రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జెడ్పీటిసి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు



**దేవరకద్ర, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల జడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి సొంత గ్రామమైన పెద్ద మునగాలచేడు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 28 మంది వనపర్తి ఎమ్మెల్యే మేగా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. చేరిన వారిలో సంజీవరెడ్డి, వెంకట్ రాములు, వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి, లక్ష్మణ్, రఘు వర్ధన్ రెడ్డి, ఆంజనేయులు, కురుమూర్తి, రామ్ కొండ గౌడ్, కృష్ణయ్య ,ఆంజనేయులు, బాలరాజు, ఆనంద్, శ్రీహరి, చంద్రయ్య, రాజేశ్వర్ రెడ్డి, నరసింహ, చుక్క రాజు, అప్రోచ్, నాగరాజు, లక్ష్మయ్య, బాల్ రెడ్డి, శంకరమ్మ, ఆంజనేయులు, వాకిటి నాగరాజు , కావలి మల్లేష్, ముష్టి వెంకట రాములు, బాల కృష్ణారెడ్డి, గంగాధర్ ఉన్నారు.

## మండల ప్రజలు ప్రయాణం చేసేటప్పుడు

# డబ్బులు ఉంటే సంబంధిత పత్రాల తో ప్రయాణం చేయగలరు

### మర్ప్కాక్ -ఎస్ఐ మధుకర్ రెడ్డి



**మర్ప్కాక్ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి )** మర్పుక్ మండల కేంద్రంలో నీ శివారు వెంకటాపూర్ గ్రామంలో మర్పుక్ ఎస్సై మధుకర్ రెడ్డి సంబంధిత సిబ్బందితో కలిసి రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ ఉన్నందున వాహనాల తనిఖీ నిర్వహించారు. శివార్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కమ్మన రాజు తన వాహనంలో 60 వేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న డబ్బును ఎస్సై సీజ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ఉన్నందున వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని 50 వేల కంటే ఎక్కువ డబ్బులు మండల ప్రజలు తమ వెంట తీసుకుని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకొని ప్రయాణం చేయాలని మండల ప్రజలకు సూచించారు. సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు.అక్కడ డబ్బులు భద్రంగా ఉంటాయని డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకొని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని ప్రజలకు సూచించారు.


# దుద్దెడలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** దుద్దెడ శ్రీకృష్ణ యాదవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం సిద్దిపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు మహదేవ్ గౌడ్, శ్రీ గోపికృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల రాజు, మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, ఎంపీటీసీ గురజాడ బాలాజీలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదవ యూత్ సభ్యులకు ఇలాంటి ఆలోచన రావడం చాలా గొప్ప విషయమన్నారు. ఎండకాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చినందుకు అభినందించారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ యూత్ సభ్యులు జక్కుల బాలు, గుర్రాల కనకయ్య, నూనె శేఖర్, దోమల బాలకిషన్, జక్కుల అనిల్, కోడెల హరీష్, జక్కుల రాజు, జక్కుల ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నూరుద్దీన్, బూరుగుల రాజు, గాజులపాటి కార్తీక్, ఆరేపల్లి శ్రీనివాస్, తిరుపతి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి నూతన ఆలయ

# ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మారుతి కిరణ్



**దోమ ఏఫ్రిల్ 26 ( ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మైలారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మరియు విగ్రహ పునః ప్రతిష్టాపన,బొడ్రాయి ప్రతిష్టాపన మహొత్సవ కార్యక్రమంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొన్నారు.అదేవివంగా ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు,పరిగి మండల మాజీ ప్రధాన కార్యదర్శి జోగు రమేష్,నరసింహ,జిల్లా బిజెవైయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్,హరి,జైశ్రీరామ్, గ్రామస్తులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

## గట్టినిఘా, బందోబస్తు మధ్య

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

### - పార్లమెంట్ ఎన్నికల పోలీస్ పరిశీలకుడు కాలురామ్ రావత్



**వికారాబాద్, జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** గట్టి నిఘా,బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల పోలీస్ పరిశీలకుడు కాలురామ్ రావత్ తెలిపారు.పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గం మేరీ ఏ నాట్ పాఠశాలలో భద్రపరిచిన ఈవీఎం,వివి ప్యాట్ల స్ట్రాంగ్ రూంను జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లతో కలిసి సందర్శించారు.స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించరు.స్ట్రాంగ్ రూమ్ భద్రతకు విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పలకరించి, వారికి ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టరేట్కు విచ్చేసిన ఎన్నికల పోలీస్ పరిశీలకుడు కాలురామ్ రావత్ ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్, వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ లు పుష్ప గుచ్చాలతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవలు అందించడం అదృష్టంగా భావించాలి

### - వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవలు అందించడం అదృష్టంగా భావించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు వికారాబాద్ జిల్లాలో ఒక సంవత్సరం ట్రైని కలెక్టర్ గా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని వెళ్ళుతున్న అమిత్ నారాయణ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ క్యాడర్లో మంచి పోస్టింగ్ ఇచ్చి,ప్రభుత్వ ఉద్యోగిగా సర్వీసు చేయడం అదృష్టమని ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేసే నిర్ణయాలు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగిగా విధులలో చేరినప్పటి నుండి పదవీ విరమణ పొందే వరకు కూడా అదే చిరునవ్వుతో పని చేయాలని, అసోషియేషన్, మీడియా,ఉద్యోగులను కలుపుకొని ఫ్రెండ్లీ పరిపాలన అందించే విధంగా ముందుకు వెళ్లాలని,సర్వీసు తోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబ సభ్యులను చూడాల్సి ఉంటుందని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో పోస్టల్ బ్యాలట్ విషయంలో మంచి సేవలు అందించారని , ఇంకా ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మంచి సేవలు అందించాలని వికారాబాద్ జిల్లాను గుర్తుపెట్టుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ట్రైని కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గారి అధ్వర్యంలో ఏ సమస్య రాకుండా శిక్షణ పూర్తి చేసుకున్నానని , మొదటగా ధారూర్ మండలం ఏంపిడిఓ గా పని చేశానని, రెవెన్యు సర్వీసు తెలుసుకోవడం,పోస్టల్ బ్యాలట్ నిర్వహించడం మంచి అనుభవం వచ్చిందని, అందరికి అభినందనలు తెలిపారు.అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ ,లింగ్యా నాయక్, ఆర్డిఓలు ఈ సందర్భంగా ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేశారు. జిల్లా అధికారులు అభినందలను తెలిపారు.జిల్లా కు ట్రైని కలెక్టర్ గా వచ్చిన ఉమా హారతికి స్వాగతం పలికారు.

## పేదలకు అండగా నిలుస్తున్న

# కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



**దోమ ఏఫ్రిల్ 26 ( ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మంగలి పద్మమ్మ కొన్ని రోజుల క్రితం తన రెండు కళ్ల ఆపరేషన్ చేసుకున్నారు.కానీ అందులో ఒక కన్ను పూర్తిగా కోల్పోయింది,రెండో కన్ను నయం కాక చూపులేక ఇటీవలే ఆమె తలకు బలమైన గాయం కూడా తగిలింది,అదేవిధంగా ఆమె కిడ్నీ కూడా బాగలేదన్న విషయం తెలుసుకొన్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొని ఆమె వైద్య ఖర్చుల కోసం కుమారుడు శ్రీకాంత్ కు ఆర్థిక సాయం అందించి, భరోసాను కల్పించారు.ఈ కార్యక్రమంలో చాపల గూడెం లక్ష్మణ్, లింగయ్య, శివ, శ్రీకాంత్, మహేందర్, రాములు, శ్రీశైలం, భానుచందర్, శివ, టి శివ, కృష్ణ, కార్తీక్, వి. శివ, అరుణ్, బి కార్తీక్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి హటావో దేశ్‌కి బచావో

– కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి



కొడంగల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్రెడ్డికీ ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి మంత్రిగా కొనసాగిన తరుణంలో నియోజకవర్గాన్ని ఎంత మేరకు అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు . రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాతనే కొడంగల్ అభివృద్ధికి నోచుకుందని కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని 69 జీవో సాధించుకుని పనులు జరుగుతున్న తరుణంలో తెలంగాణ ఉద్యమం నుండి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అయినా శాసనసభలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం శాసనసభలో ప్రశ్నించడంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 69 జీవో ను నిలుపుదల చేసి నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేశారు. మరి అప్పుడు మీ పోరాటాలు ఎక్కడ పోయినాయి అని డీకే అరుణమ్మను ప్రశ్నించారు . కొడంగల్ నియోజకవర్గంలో ని కోస్గి మండల కేంద్రంలో బస్ డిపో నిర్మాణం కోసం నాలుగు ఎకరాల భూమిని సొంత డబ్బులతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగించిన ఘనత తమదని కొడంగల్ నియోజకవర్గానికి మొదటిసారి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందినప్పుడు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో సబ్ స్టేషన్లు లేక ట్రాన్స్ఫార్మర్లు, బోరు బావుల కింద అక్కడక్కడ పంటలు వేసుకున్న రైతుల కరెంటు లేక పంట నష్టపోతుంటే గమనించిన ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి తమ పార్టీ ప్రభుత్వం లేకపోయినా శాసనసభలో కొడంగల్ నియోజకవర్గం గురించి కొట్లాడి ఉమ్మడి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సబ్స్టేషన్లు ట్రాన్స్ఫార్మర్లు నిర్మింప చేశారని కొడంగల్ నియోజకవర్గ వెనుకబడి నందున కొడంగల్ నియోజకవర్గం లో డిగ్రీ కళాశాల కోస్గిలో పాలిటెక్నిక్ కళాశాల ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశారని ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించారని , కొడంగల్ నియోజకవర్గంలో గతంలో బిజెపి పార్టీ లేదు ఇప్పుడు కూడా లేదు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వంశీచంద్రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని బిజెపికి హటావో దేశ్ కు బచావో అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకం అయి కొడంగల్ అభివృద్ధి గురించి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయించాలని కార్యకర్తలకు తెలియజేశారు

## బిజెపి పార్టీ విలేకరుల సమావేశంలో జర్నలిస్టులకు దక్కని గౌరవం

కొడంగల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :: కొడంగల్ మండల కేంద్రంలో బిజెపి నాయకుడు పున్నం చంద్ లహోటి స్వగృహంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి డీకే అరుణమ్మ విలేకరుల సమావేశంలో కొందరు జర్నలిస్టుల పట్ల పక్షపాత వైఖరి చూపించిన బిజెపి నాయకులు.



## అప్పులు తీర్చలేక గుర్తుతెలియని పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

– వివరాలు వెల్లడించిన ధారూర్ ఎస్ఐ పి, వేణుగోపాల్ గౌడ్



ధారూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) అప్పులు తీర్చలేక గుర్తుతెలియని పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో శుక్రవారం నాడు చోటుచేసుకుంది. ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారంతేదీ 25-04-2024 నాడు రాత్రి 10:00 గంటలకు సమయంలో ఫిర్యాదు దారుడు ముసలిగల లక్ష్మి బర్త అనంతయ్య, వయస్సు 40 సంవత్సరాలు, కులము ఎస్సి,వృత్తి: వ్యవసాయం,గ్రామం నాగారం ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా, ఆమెకి నాగారం గ్రామస్తుడైన అనంతయ్య తండ్రి హనుమయ్య,వయస్సు 42 సంవత్సరాలు గారితో 25 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి ముగ్గురు సంతానం కలదు.గ్రామంలో ఇల్లు సరిగ్గా లేనందుకు నూతనంగా ఇల్లును అనంతయ్య నిర్మించడం జరిగింది.దాని నిమిత్తం ఊర్లో తెలిసిన వారి దగ్గర అప్పులు చేయడం జరిగింది.ఇట్టి అప్పులను తీర్చడం ఎలా అని చెప్పి తరచూగా బెంగ పడేవాడు అదే విషయంపై తన భర్త విరక్తి చెంది తేదీ 22-04-2024 నాడు మధ్యాహ్నం 01:00 సమయంలో ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి అతనే వెళ్లి తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయినాడు,ఆ రోజు నుంచి చికిత్స పొందుతూ మెరుగైన చికిత్స కోసం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తేదీ:25-04-2024నాడు తీసుకెళ్తుండగా సాయంత్రం అందాజా 05:30 గంటలకు మార్గమధ్యంలోని స్పృహ కోల్పోయినాడు. ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా డాక్టరు చనిపోయినట్లు ధ్రువీకరించినాడు. ఇట్టి సంఘటన పైన చర్య తీసుకోమని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## బషీరాబాద్ మండలంలో
## పలువురు ఎంపిటిసిలు బిజెపి పార్టీ వైపు చూపు !

బషీరాబాద్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా బషీరాబాద్ మండలంలో రోజురోజుకు చాప కింద నీరు లాగా బిజెపి పార్టీ దూసుకుపోతుందని, రెండు మూడు రోజుల క్రితం, ముగ్గురు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచులు, ఒక మాజీ ఎంపీటీసీ, బిజెపిలో చేరారు, అది మరవకముందే వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు బిజెపి పార్టీ వైపు వెళ్తున్నారని, బషీరాబాద్ మండలంలో కొందరు మెజారిటీ ఎంపీటీసీలు, బిజెపి పార్టీలో చేరేందుకు బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, మధ్యవర్తిత్వం ద్వారా బిజెపి కండువా కప్పుకునేందుకు చర్చలు జరుపుతున్నారు.

## దుర్గం చెరువు మాజీ సర్పంచ్ కొండకల్లు మల్లయ్య
## కుమారుని వివాహం రంగ రంగ వైభవంగా జరిపారు



మోమిన్ పేట్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) మోమిన్ పేట్ మండల్ దుర్గం చెరువు కొండకల్ మల్లయ్య మాజీ సర్పంచ్ కుమారునీ వివాహానికిదుర్గం చెరువు గ్రామస్తులు చుట్టాలు బంధువులు నాయకులు అధికారులు జడ్పీ విజయకుమార్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వివిధ పార్టీ నాయకులు ఈ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివాహానికి వచ్చి దావ దంపతులను ఆశీర్వదించారు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు గుంతకల్ కిష్టయ్య. కొండకల్ మాజీ సర్పంచ్ మల్లయ్య. కొండకల్ మోహను కొండకల్ నారాయణ. గుంతకల్ డీలర్ నాగయ్య వారి కుటుంబ బంధువులు గ్రామస్తులు వారు నివాహము ఎంతో సంతోషంగా జరిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): రాబోయే హైదరాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను హైదరాబాద్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్న మంచి నాయకుడని గొప్ప సేవాభావం కలిగినవాడని ప్రజల పట్ల అంకితభావం కలవాడని అన్నారు.ఎంతో మంది విద్యార్థులకు విద్యాదాత అని అన్నారు.గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాల పట్ల ఆశాజ్యోతి గా వెలుగొందుతున్న మన గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నను గెలిపించుకోవాలి అని పిలుపునిచ్చారు.బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలంటే మన బీసీ బిడ్డ అయిన గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నను భారీ మెజారిటీతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు గెలిపించుకోవాలని మంచి వ్యక్తిని ఎన్నుకుంటే మంచి సమాజం ఏర్పడుతుందని, మన బిడ్డల భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని,అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మన గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నను గెలిపించాలని హైదరాబాద్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ
## అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

– కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు సంజీవ రెడ్డి, బి.కృష్ణ ముదిరాజ్, పార్టీ నాయకులతో కలిసి డివిజన్ పరిధిలోని ధరణి నగర్లో శుక్రవారం పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, భాస్కర్ రెడ్డి, గుడ్ల శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, పి.రాజబాబు, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, చారి, రాజు యాదవ్, వెంకటేశ్వరరావు, ఆంథోనీ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ప్రసాద్, కాపా శ్రీనివాస్, మహేష్, మీసాల జనయ్య, సన్యాసిరావు, బాలస్వామి సాగర్, ప్రకాష్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, రాజ్యలక్ష్మి, శ్యామల, సూర్యకుమారి, పర్వీన్, యస్మిద్, మహమూదా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లో అడ్వకేట్లను కలిసిన ఈటల రాజేందర్

– భారతదేశాన్ని పాలించే సత్తా ప్రధాన నరేంద్ర మోడీకే ఉంది

– మల్కాజ్గి పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** గత 3 రోజులుగా రంగారెడ్డి , మల్కాజ్ గిరి కోర్టు, కూకట్ పల్లి కోర్టులలో అడ్వకేట్లను ఈటల రాజేంద్ర సమావేశమై చర్చించారు. చర్చలో భాగంగా సమాజంలో మంచి, చెడులు తెలిసిన ఆ లాయర్లు ఒకటే మాట ప్రధాని మోదీకి మాత్రమే భారత దేశాన్ని పాలించే సత్తా ఉందని అన్నారు. దేశంలో శాంతి భద్రతలు, దేశ రక్షణ, దేశ ప్రజల ఆత్మగౌరవం, దేశ ఆర్థికాభివృద్ధిని ఏక కాలంలో కాపాడగలిగే శక్తి ప్రధాని మోదీకి మాత్రమే ఉందన్నారు. భారత మాత ముద్దు బిడ్డ అయిన నరేంద్రమోదీని గెలిపించాలని తామందరూ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ సారి తప్పకుండా భారతీయ జనతా పార్టీకే ఓటు వేస్తామంటున్నారు. గత 23 సంవత్సరాలుగా నేను ఈ పార్లమెంటు నియోజక వర్గానికి సుపరిచితుడిని, బీఆర్ఎస్ పార్టీ మద్యాన్ని నమ్ముకున్నట్లే, కాంగ్రెస్ పార్టీ కూడా మద్యాన్ని, డబ్బుని నమ్ముకునే ఎన్నికలలో ముందుకు వెళుతోంది. అమలు చేయలేని అబద్ధపు హామీలను రేవంత్ రెడ్డి ఎన్నో ఇచ్చేస్తున్నారు. ప్రజలను మోసం చేయబోతున్నారని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే ప్రజలు అబ్‌కీ బార్ చార్‌సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారు. ఈ పార్లమెంట్ నియోజక వర్గంలో నన్ను నిండుమనస్సుతో ఆశీర్వదిస్తామని ప్రజలందరూ హామీ ఇస్తున్నారని అన్నారు.

**ఇంటింటి ప్రచారంలో దూసుకెళ్తున్న ఈటల రాజేందర్**

కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ లోనీ ఇంద్రానగర్, శ్రీ శ్రీ నగర్ కాలనీలో స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో ఈటల రాజేందర్ పూజలు నిర్వహించి డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. స్థానిక మహిళలు హారతులతో స్వాగతం పలికి, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ స్థానికుల నుండి అపూర్వస్పందన లభించింది అని అన్నారు. ఈసారి దేశంకోసం, మోదీకోసం బీజేపీకి ఓటువేస్తామని అంటున్నారని తెలిపారు.

# ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ

– కార్యకర్తలంతా విభేదాలను విడిచిపెట్టి ఏకతాటిపై ఉండాలి

– మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి

– మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను ఉపేక్షించభోదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్లోని పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరివర్ధన్ మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టు పెట్టొద్దు అన్నారు. ఇంచార్జ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో పట్నం సునీత ఎట్టి పరిస్థితుల్లో గెలిచి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోవాలని, విభేదాలను విడిచిపెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందర్నీ కలుపుకొని వెళ్లాలన్నారు. ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు. పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనకు నిలయాలు ఆలయాలు

– వైభవంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**యాచారం, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** ప్రజలు భక్తుల్లో అపారమైన భక్తి భావం సంతరించుకోగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో శుక్రవారం శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రీ గొల్ల కేతమ్మ శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లన్న స్వామి శ్రీ ఎల్లమ్మ దేవత శ్రీ చౌడమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం శ్రీ శ్రీ ఆచార్య పరిశుద్ధానంద స్వామి , రేవల్లి రాజు శర్మ , అరవింద్ శర్మ ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించిన ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ అరుణ పాండురంగారెడ్డి, బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. దేవాలయాల వల్లే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆధ్యాత్మిక చింతనకు ఆలయాలు నిలయాలని ఆధ్యాత్మిక పరివర్తనతోనే మానవ దైనందిన జీవితం అలరారుతోందని అన్నారు. ప్రతీఒక్కరు ఆధ్యాత్మికంగా ఉండడం వల్లే శాంతియు-ంతంగా ఉండగలుగుతామని అప్పుడే ప్రపంచం కూడా శాంతియుతంగా ఉంటుందని పేర్కొన్నారు. గ్రామ-స్తులందరి సహకారంతో దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించుకోవడం అభినందనీయమన్నారు. ఉత్సవాల్లో మాజీ ఉపసర్పంచ్ వరప్రసాద్ రెడ్డి, జంగయ్య యాదవ్, రాజుయాదవ్, శ్రీశైలం, మాధవచారి, జగదీష్, నందు, గణేష్, చిత్తారి, పవన్, జగన్ తదితరులతోపాటు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# “నవీన్ రెడ్డి” మనం గెలుస్తున్నాం..!

– బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

– జడ్చర్ల మినర్వ హెూటల్ వద్ద నవీన్ రెడ్డితో కాసేపు సంభాషణ




**కొత్తూరు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** నవీన్ రెడ్డి ఎలా ఉన్నావయ్యా బాగున్నావా? మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మనం గెలుస్తున్నాం సర్వే రిపోర్ట్ లు పాజిటివ్ గా వచ్చాయి.. అంటూ బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం పాలమూరు బస్సు యాత్ర కార్యక్రమం సందర్భంగా ఆయన మహబూబ్ నగర్ వెళ్తూ మార్గమధ్యలో ఉన్న జడ్చర్ల లోని మినర్వా ఫుడ్ కోర్టు వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం. నవీన్ కుమార్ రెడ్డి కలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నవీన్ రెడ్డిని చూడగానే సర్వే రిపోర్ట్ బాగుంది మనం గెలుస్తున్నాం అంటూ నవీన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం విశేషం. పార్లమెంటు ఎన్నికల్లో కూడా బాగా కష్టపడి పని చేయాలని ప్రస్తుతం ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైందని దీనిని ప్రజల్లోకి బాగా తీసుకెళ్లాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిశా నిర్దేశం చేసినట్టు చెప్పారు. నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ తప్పకుండా విజయం సాధిస్తుందని నవీన్ రెడ్డితో కేసీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ కాసేపు భవిష్యత్తు రాజకీయాల గురించి చర్చించడం పట్ల నవీన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.

# కాసాని గెలుపు ఖాయం

– బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్

– చేవెళ్లలో బిఆర్ఎస్ ప్రచారం షురూ



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్లో బలహీన వర్గాల గొంతుక కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలో దేవుని ఎర్రవల్లి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు కాసాని గెలుపు కోసం టిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ... చేవెళ్లలో కాసాని గెలుపు ఖాయమన్నారు. టిఆర్ఎస్ పాలనలో రైతులు ప్రజలు సంతోషంగా ఉండే వారని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కరెంటు కోతలు రైతు కళ్ళల్లో కన్నీళ్లు మిగిల్చిందన్నారు. 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కింది అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలులో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే రైతుల కళ్ళల్లో ఆనందం ఉండాలంటే బలహీన వర్గాల గొంతుక కాసానిని ఎంపిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు శేరి శివారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగా శ్రీధర్ రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ గాని, మద్దెల చింటు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, బూర్ల మహేష్, ఎంపీటీసీ సత్యనారాయణ చారి, మహేందర్, శ్రీనివాస్, తెలుగు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్





**(ప్రజా జ్యోతి ఏప్రిల్26/ తలకొండపల్లి)** వెంకటరావుపేట్ పద్మ గార్డెన్స్ లో వెల్జాల్ ఎంపిటిసి అంబాజీ మేనల్లుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. తలకొండపల్లి దేవకి గార్డెన్స్ లో రాంపూర్ వాస్తవ్యులు అర్జునయ్య కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరుల ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వెల్జాల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త ఈటమొని మారుతి నూతన గృహప్రవేశంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మోహన్ లాల్, అఖిలేష్ గౌడ్ ,బంధులాల్ ,కృష్ణ ,అశోక్, పరంధాములు ,జగన్ తదితరులు పాల్గొన్నారు

# అలైన్ ఫార్మసీ కంపెనీలో భారీ అగ్ని ప్రమాదం

- నందిగామలో ఘటన - కార్మికులంతా సేఫ్
- సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న "ఎమ్మెల్యే శంకర్"
- 50 మందిని కాపాడిన 17 ఏళ్ల బాలుడు సాయి చరణ్
- సాయి చరణ్‌ను అభినందించిన ఎమ్మెల్యే శంకర్
- ఎమ్మెల్యే పదివేల నగదు పారితోషకం ఇస్తే వద్దని నిరాకరించిన బాలుడు





**నందిగామ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో శుక్రవారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. నందిగామ మండల కేంద్రంలోని అలైన్ ఫార్మసీ కంపెనీలో ప్రమదవశాత్తు ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే అగ్నికీలలు ఎగిసిపడటంతో.. కంపెనీ మొత్తానికి మంటలు వ్యాపించాయి. ప్రమాద సమయంలో కంపెనీలో సుమారు 100కుపైగా కార్మికులు ఉండగా.. ప్రాణ భయంతో చాలా మంది బయటకు పరుగులు తీశారు. అయితే.. దట్టమైన పొగ అలుముకోవటంతో.. ఎటువెళ్లలేక సుమారు 50 మంది వరకు లోపలే చిక్కుకుపోయారు. కంపెనీలో వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు కార్మికులు తెలిపారు. హోమియోపతి, ఇతర మందులకు సంబంధించిన తయారీ ఇక్కడ జరుగుతాయి. వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పురవ్వలు చెలరేగి కెమికల్ మందులపై పడడం అక్కడ మంటలు చెలరేగాయి అదే విధంగా మందుల తయారీలో వాడే ఆల్కహాల్ సైతం 15 బ్యారెల్స్ అక్కడ ఉండడంతో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయిదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే పరిశ్రమను ఆనుకుని నూతనంగా నిర్మిస్తున్న షెడ్డులో వెల్డింగ్ పనులు జరుగుతుండగా.. మంటలు అంటుకున్నాయని మరి కొందరు కార్మికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదావు 50 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. కొందరు కార్మికులను కిటికీల్లోంచి నిచ్చెనల సాయంతో బయటకు తీసుకొచ్చారు. అసలు ఈ ప్రమాదం ఎలా జరిగిందన్నది తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హుటాహుటిన కంపెనీ వద్దకు తన కార్యకర్తలతో కలిసి చేరుకున్నారు సహాయ కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించి ప్రాణ నష్టం జరగకుండా తన వంతు సాయం చేశారు. ఎమ్మెల్యే తక్కువ వ్యవధిలోనే సంఘటనా స్థలం వద్దకు చేరుకొని కార్మికుల ప్రాణాలు కాపాడేందుకు సత్వర చర్యలు తీసుకున్నందుకు పలు వర్గాల నుండి హర్షం వ్యక్తం అవుతుంది.

**బాలుడి సాహసం**

అగ్ని ప్రమాద సమయంలో ఓ బాలుడు ధైర్య సాహసాలు ప్రదర్శించాడు. ప్రమాదాన్ని ముందుగా గుర్తించిన బాలుడు 17 ఏళ్ళ సాయిచరణ్.. కంపెనీ మంటల్లో చిక్కుకున్న బాధితులను 50 మందిని కాపాడాడు. అగ్నిప్రమాద తీవ్రతను పసిగట్టిన బాలుడు.. భవనం పైకి ఎక్కి తాడు కట్టాడు. కిటికీ ద్వారా కార్మికులు కిందకు దిగేందుకు సాయచరణ్ సాయం చేశాడు. 50 మందిని కార్మికులను కాపాడాడు. సాయి చరణ్ సాహసాన్ని పలువురు మనసారా అభినందించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాయి చరణ్ ను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే శంకర్ పదివేల రూపాయలు తీసి బాలుడికి నగదు పారితోషకం బహుమానంగా ఇవ్వడానికి ప్రయత్నించగా ఆ బాలుడు నిరాకరించాడు. అసలు 17 ఏళ్ల బాలుడు సాయిచరణ్ అక్కడికి తన మిత్రుడు తల్లి కోసం వెళ్ళాడు తన మిత్రుడు తల్లి అందులో పని చేస్తుంది అని వాడికోసమని ఇక్కడికి వచ్చానని చెప్పాడు. అయితే అప్పుడు ఏం చేయాలో తెలియక వారిని కాపాడాలన్న ఆత్రుతతో తాడు సాయం తీసుకొని భవనం పై కట్టడం జరిగిందని చెప్పాడు. ప్రస్తుతం ఈ విషయం ఇంట్లో తెలిస్తే తమ అమ్మానాన్న రేణుక వెంకటేష్ తిడతారని దయచేసి వారికి చెప్పొద్దని ఆ బాలుడు వేడుకోవడం అక్కడ అందరిని ఆలోచింపజేసింది. ప్రాణాపాయ సమయాల్లో మనకెందుకులే అని వెళ్లిపోయే నేటి రోజుల్లో అభం శుభం తెలియని ఒక 17 ఏళ్ల బాలుడు ఇలా సాటి మానవులను కాపాడేందుకు తన వంతు సాయం చేసినందుకు ప్రశంసల వెల్లువ మొదలైంది. కంపెనీలో ఎంత నష్టం జరిగిందో ఇప్పటివరకు యాజమాన్యం ప్రకటించలేదు. సంఘటన స్థలాన్ని శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి తదితర పోలీసు అధికారులు సందర్శించారు.

# జోగిపేటలో జోరుగా బిజెపి ప్రచారం



**అందోల్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** జోగిపేట పట్టణంలో బిజెపి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. శుక్రవారం జోగిపేటలో నిర్వహించిన ప్రచారంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి భీమారావు బసవంతరావు పాటిల్ సతీమణి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వ్యాపార సముదాయాలతో పాటు ఇంటింటికి తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ..అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ లాంటి బిజెపి పార్టీని గెలిపించడం మనందరి బాధ్యత అన్నారు. మన ప్రాంతం ఉ న్నతంగా అభివృద్ధి సాధించాలంటే మీ విలువైన ఓటును జహీరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ ను గెలిపించడం కొరకు కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరుతూ ప్రచారంలో ముందుకు సాగారు. ప్రచారంలో వారి వెంట బిజెపి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాలు అభివృద్ధికి సహకారం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 26,(ప్రజాజ్యోతి):** ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం మల్కాజిగిరి సర్దార్ పటేల్ నగర్ లో నాగ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రైనారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయాలు మానవుల్లో ఆధ్యాత్మిక భావన పెంపు నకు ఎంతో దోహద పడతాయని తెలిపారు. ఆల యాల సందర్శనతో పుణ్యం లభిస్తుందన్నారు. అదే విధంగా మానసిక ప్రశాంతత ఏర్పడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, జవహర్ నగర్ కార్పొరేటర్ ఏకే మురు గేష్, సీనియర్ నాయకులు వాసగోని శ్రీనివాస్ గౌడ్, కేశెట్టి రాములు, శ్రీకాంత్, నర్సింగ్ తదిత రులు పాల్గొన్నారు.

# దారిపొడవునా నీరాజనం ఆశీర్వదించండి, అభివృద్ధి చేస్తా

## - బిజెపి అభ్యర్థి బిబిపాటిల్



**జహీరాబాద్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ కు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు,దారి పొడవునా ఆయనకు నీరాజనం పలికారు. కోహీర్ మండలం,జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బిబి పాటిల్ ప్రచార రథంతో ర్యాలీ చేపట్టారు,ఈ సందర్భంగా పార్టీ ఆయా మండలాల నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రచార రథం నుంచి బిబి పాటిల్ అభివాదం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. కొత్తూర్ లోని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. కోహీర్ లో శివాజీ విగ్రహంకు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురుజువాడలో బస్వేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు,మాద్రి లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన ఘనత మోదీకే దక్కిందని పేర్కొన్నారు. పేద, అట్టడుగు వర్గాల ప్రజల కు బిజెపి మోడీ ప్రభుత్వం చేయూతనిచ్చిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మోదీ నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. జాతీయ రహదారులు అభివృద్ధి, రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ను ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉ oదని చెప్పారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిపించి మోదీ కి జహీరాబాద్ పార్లమెంట్ సీటును బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త బిజెపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశంలో బిజెపి 400 పైగా స్థానాలను కైవసం చేసు కుంటుందని, అందులో జహీరాబాద్ సీటు కూడా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డి సి సి బి అధ్యక్షులు ఎం. జైపాల్ రెడ్డి, అలె భాస్కర్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### బిబి పాటిల్ సమక్షంలో

## బీజేపీలో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసి ఎంపి రజనిప్రియ

**ఝరాసంగం, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి న్యూస్** బిజెపి లో చేరిన బి ఆర్ ఎస్ ఝరసంగం ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ సంతోష్ పాటిల్, బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బిబి పాటిల్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జైపాల్ రెడ్డి, ఆలే భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం



**జహీరాబాద్, ఏప్రిల్ 26 ( ప్రజా జ్యోతి న్యూస్** పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ టి ఎస్ ఎస్ సి సి డి సి చైర్మన్ వై.నరోత్తం మొగుడంపల్లి, ఔరంగనగర్ ఎనగుంది ముకుంద్ రెడ్డి కుమార్తె వివాహానికి పట్టణంలోని యస్.వి.ఫంక్షన్ హాల్ లో జరిగిన సి.యం.జనార్దన్ రెడ్డి కుమారుని వివాహానికి,పట్టణంలోని ఎన్.కన్వెన్షన్ హాల్ లో రాయిపల్లి డి, కెంపుల వేణుగోపాల్ కుమార్తె వివాహానికి, ఖాసింపుర్ గ్రామంలో జరిగిన మాజీ ఎంపిటిసి బి.రాజు సోదరుని వివాహానికి, పోతిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన కె.నర్సింలుసోదరుని కుమార్తె వివాహానికి, పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాల్ లో జరిగిన మద్రి ఎన్.బిచ్చప్ప కుమారుని వివాహానికి లలో నూతన వదువరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ వివాహా వేడుకల్లో ఎంపిపి ఉపాధ్యక్షులు వి.రాములు మాణిక్ ప్రభుగౌడ్,మాజీ సర్పంచ్ నర్సింలు, రాంచందర్, శ్రీనివాస్, రాజు, విఠల్, మోహన్,మాణిక్ రెడ్డి, సి.యం.మాణిక్ రెడ్డి, కృష్ణ, నర్సింహారెడ్డి, కిష్టయ్య టీచర్, శేఖర్, పాండురంగా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, అమృత్, శ్రీనివాస్, చెంగల్ జైపాల్, క్రిష్టారెడ్డి, మాణయ్య, మల్లన్న, అంజయ్య, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలకు పెద్దపీట



**జగదేవపూర్, ఏప్రిల్26(ప్రజాజ్యోతి):** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ శుక్రవారం జిల్లాలోనీ జగదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ లో భాగంగా, ముందుగా ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును అయినా స్వయంగా పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడి నుండి వార్డులో ప్రసవించిన తల్లి దగ్గరికి వెళ్లి, పుట్టిన బిడ్డకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, తల్లి యొక్క ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తల్లి బిడ్డల సంరక్షణ చర్యల గురించి తల్లికి వివరించారు, అందులో భాగంగా, ముర్రు పాలు యొక్క ప్రాముఖ్యత గురించి, వ్యాధి నిరోధక టీకాల , పోషణ,గురించి కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వైద్యాధికారికి ఆరోగ్య సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా, వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం మేరకు మళ్లీ ఎండ తీవ్రత రోజురోజుకు మరి ఎక్కువ అవుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఐవీ ఫ్యూయెడ్స్ లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎండలో పనిచేసే వారు ఎవరికైనా ఆరోగ్య సిబ్బందిచే ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేయాలని, వడదెబ్బకు గురి అయిన వ్యక్తి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా చికిత్స అందించాలని తెలిపారు, నార్మల్ ప్రసవాల సంఖ్య పెంచాలని, తల్లి బిడ్డల సంరక్షణ చర్యలు చేపట్టాలని,%ఖ్రా/ర్రా% సంఖ్య పెంచాలని, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు100% సమయం లోపల అందించే విధంగా చూడాలని, తల్లి బిడ్డలం పోషణ పైన అవగాహన కల్పించాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన 30 ఏళ్ల పైబడి ఉన్న వారందరికీ ఎన్సిడి %చీజణ% కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ నిర్వహించాలని, అవసరం ఉన్నవారికి మందులు ఇచ్చి ఫాలోఅప్ నిర్వహించాలని, అత్యవసర సమయంలో ఉపయోగించే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆదేశించారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, కీటక జనిత వ్యాధుల నిర్మూల కార్యక్రమంలో భాగంగా డ్రైడే శుక్రవారం రోజు మాత్రమే కాకుండా అన్ని రోజులు డ్రై డే గా పాటించాలని. జాతీయ మరియు రాష్ట్ర,ఆరోగ్య కార్యక్రమాల ద్వారా సేవలందించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ఎంట్రీస్ చేసుకోవాలని, టెలి మెడిసిన్ ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు కల్పించవచ్చని తెలిపారు. మనకిచ్చిన హెల్త్ ఇండికేటర్స్ టార్గెట్లను 100% పూర్తయ్యే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని. ఆరోగ్య సిబ్బంది డ్రెస్ కోడ్ తప్పకుండా పాటించాలిఅని, సమయపాలన పాటించని వారిపైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి ఏవో, వైద్య అధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవిలో జాగ్రత్తలు అవసరం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** వేసవి కాలంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి కాబట్టీ ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ సీనియర్ హెూమియోపతి వైద్యుడు వల్లకోటి దేవేందర్ అన్నారు. కొండపాక లోని ఆనంద నిలయంలో వృద్ధులకు ఉచితంగా వడ దెబ్బ నివారణ కొరకు హెూమియోపతి మందులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్ మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల నుంచి పలు వృద్ధ, అనాథ పిల్లల ఆశ్రమల్లో ఉచితంగా మందుల పంపిణీ చేస్తున్నామన్నారు. ఎండ తీవ్రత బాగా వున్నప్పుడు అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని సూచించారు. నీటిని, ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఇంఛార్జి అరుణ ప్రతాప్ రెడ్డి, గట్టు అమర్నాథ్, వడ్డేపల్లి సుధాకర్, పెరాల రాజులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహానికి పుస్తే మెట్టెలు అందజేత

### – మర్కూక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్



**మర్కూక్ ఏప్రిల్,26 (ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన ఎరుకలి భాగ్యమ్మ కూతురు కవిత వివాహానికి మర్కుక్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ పుస్తే మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాములపర్తి గ్రామానికి, పేదింటి ఆడబిడ్డలకు తనవంతు సాయం చేయడంలో ముందు ఉంటానని,ఆపద సంపదలలో తోడుగా ఉండడం నా బాధ్యతగా తీసుకుంటానని అన్నారు.వారితో పాటుగా బీసీ మోర్చ అధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం స్వామి గౌడ్,మండల ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు రాజంగారి మహేష్, బూత్ అధ్యక్షుడు ఏ.స్వామి,యల్.సురేష్ ఇతర నాయకులు బబ్లూ గౌడ్, రవి, మహేష్, నితిన్, హరికృష్ణ, శ్రీకాంత్, మధు, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### – మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్



**హుస్నాబాద్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకట్ ఆధ్వర్యంలో పట్టణంలోని 1వ వార్డులో శుక్రవారం కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనిత, కౌన్సిలర్ కొంకటి నళిని దేవి, పేరుక భాగ్యరెడ్డి, సమన్వయ కమిటీ కన్వీనర్ గోవింద రవి, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎండి అన్వర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, ఎండి ఆయూబ్, నాయకులు కొంకటి రవి, పూదరి రవీందర్ గౌడ్, బొజురవీందర్, లక్ష్మణ్ నాయక్, వాల నవీన్ రావు, భాష వేణి రాజయ్య, బొల్లి శ్రీనివాస్, గాందే చిరంజీవి, రాజేష్, కూతాటి విజయభాస్కర్, బొల్లం నవీన్ పాస్టర్, గడ్డం సదానందం, మారుపాక మల్లేశం, పార్నంది ఆనందం, థామస్, భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా రేపాక తిరుపతి ముదిరాజ్



**తొగుట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ):**తెలంగాణలో అధికారని దక్కిచుకున్న అధికార కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతుంది కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన రాష్ట్ర అధ్యక్షులు మరియు ఫిషర్మెన్ మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ టీపీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పార్లమెంట్ నియోజకవర్గలకు ఇంచార్జ్ లను నియమించారు మెదక్ పార్లమెంట్ ఇంచార్జిగా టి పి సి సి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ నియమితులయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఫిషర్మేన్ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ కి దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి అయిన ధన్యవాదాలు తెలిపారు అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా అధికారాన్ని దక్కిచ్చుకున్నామో అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గల్లో మెజార్టీ తెచ్చేలా అందరు నాయకుల సమాన్వయంతో పని చేయాలని అయిన కోరారు.

# హైదరాబాద్‌కు బస్సు సర్వీసులు నిలిపివేసిన ఆర్టిసి అధికారులు

- కాలం చెల్లిన బస్సులు: కేటాయించిన అధికారులు
- 20 రోజులుగా ప్రయాణికుల అవస్తలు పట్టని ఆర్టిసి డియం
- మంత్రి నియోజకవర్గంలో ఆర్టిసి అధికారుల ఇష్టారాజ్యం
- హైదరాబాద్ వరకు బస్ సర్వీసులు పునరుద్ధరించాలి
- డిపోకు కోత్త బస్సులు కేటాయించాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్






**హుస్నాబాద్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని బస్ డిపోకు చెందిన ఆర్టిసి అధికారుల ఇష్ట రాజ్యం సాగించడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి నిత్యం హైదరాబాద్ కు ప్రయాణం చేసే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండేలా ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు బయలుదేరే సూపర్ లగ్జరీ బస్ సర్వీసును గత 20 రోజుల క్రితం ఆర్టిసి అధికారులు రద్దు చేయడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం బస్ రూట్లపై అవగాహన లేని ఆర్టిసి డిఎం, ఇతర అధికారులు మూలంగా ఇటీవల ఇతర డిపోల నుండి వచ్చిన కాలం చెల్లిన బస్ సర్వీసులు తీసుకోని నడిపించడం వల్ల తరుచుగా రిపేర్ రావడం వల్ల డిపోకు వచ్చే అకొద్దిపాటి ఆదాయానికి గండిపడే పరిస్థితి నెలకొందని ఆర్టిసి డిఎం వెంకటేశ్వర్లు, అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ ఆర్టిసి ఆర్ఎం వెంటనే స్పందించి హైదరాబాద్ వరకు సూపర్ లగ్జరీ బస్ తోపాటు ఇతర ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసులను పునరుద్ధరించి హుస్నాబాద్ బస్ డిపోకు మరిన్ని నూతన బస్ సర్వీసులు తెప్పించి డిపోలో బస్సుల సంఖ్యను పెంచి హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు రావాణా సౌకర్యం మెరుగు పరచడానికి కృషి చేయాలని కోరారు.

**డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు పై వెంటనే చర్యలు తీసుకోవాలి:**
హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక బస్ డిపో అయినప్పటికీ డిపో ప్రారంభంలో మేనేజర్‌గా పని చేసిన ఖాన్ లాంటి అధికారులను నియమిస్తేనే తప్ప డిపో లాభాల బాటలో నడిచే ప్రసక్తే లేదని అన్నారు. డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఏనాడు కూడా దూరప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రావాణా సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగకుండా ఒక్కరోజు కూడా బస్ రూట్ సర్వేలు చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వ, ప్రయివేటు బస్ సర్వీసుల కండిషన్ ఎలా వుంటున్నాయో, గ్యారేజ్ బాధ్యుల పనితీరుపై పర్యవేక్షణ చేయకుండా డిఎం నిర్లక్ష్యం చేయడం వల్ల చాలా సార్లు బస్ సర్వీసుల ప్రయాణంలో ప్రయాణికులకు తీవ్ర అంతరాయాలు ఏర్పడ్డాయని అన్నారు. డిఎం వెంకటేశ్వర్లు వైఖరి మూలంగా ఆర్టిసి, ప్రయివేటు డ్రైవర్, కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. డిపో మేనేజర్ తన ఇష్టానుసారంగా షెడ్యూల్ నడిపిస్తున్న రూట్లను రద్దు చేసి ఆర్టిసి సంస్థకు నష్టం వాటిల్లే పనులను చేస్తున్నప్పటికీ జిల్లా, రాష్ట్ర ఆర్టిసి అధికారులు ఏమి పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజలు, ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుపై శాఖ పరమైన చర్యలు తీసుకోని బస్ డిపోను లాభాల బాటలో నడిపించేందుకు సమర్థవంతమైన అధికారిని మేనేజర్ గా నియమించేలా రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తోగుట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి )** లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బంటు లింగం కూతురు.రవళి స్వామి ముదిరాజ్ వివాహానికి దౌల్తాబాద్ వి ఆర్ ఆర్ ఫంక్షన్ హాలో హాజరై చెరుకు శ్రీనివాస్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తోగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి.తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి ముదిరాజ్. సింగల్ విండో డైరెక్టర్ ఆల్వాల్ కృష్ణ గౌడ్ జీడిపల్లీ భిక్ష పతి.ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు జీడ్డిపల్లి స్వామి నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు

- 2 లక్షల 23 వేల నగదు పట్టివేత - అక్కన్నపేట ఎస్సై వివేక్ వెల్లడి

**హుస్నాబాద్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** అక్కన్నపేట బార్డర్ చెక్పోస్ట్ స్టాటికల్ సర్వేలెన్సు టీమ్స్ ద్వారా వాహనాల తనిఖీ నిర్వహించగా ముగ్గురు వ్యక్తుల దగ్గర వారి వాహనాలలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఉన్న 2 లక్షల 23 వేల రూపాయలను తీసుకొని వెళ్ళుచుండగా సీజ్ చేయడం జరిగిందని అక్కన్నపేట ఎస్ఐ వివేక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డబ్బులు డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత బాధితులు సరియైన ఆధారాలు తీసుకొని వెళ్లి డబ్బులు రిలీజ్ చేసుకోవాలని సూచించారు.



# తనిఖీలలో భాగంగా నగదు పట్టివేత



**హుస్నాబాద్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** కోహెడ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం తెల్లవారు జామున సిబ్బందితో కలిసి సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించగా గుండు వైభవ్ కరీంనగర్ నివాసి తన వాహనంలో 60 వేలు ఎలాంటి ఆధారాలు డబ్బులు ఉండగా సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పై సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.

## బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ రెండు పార్టీలు మాయమాటలు చెప్పడం తప్ప చేసింది ఏమి లేదు

- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి
- మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపు ఖాయం
- రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం



**రాయపోల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** ఎన్నికలలో పోటీ చేసే రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలని ఓటుకు నోటు అనే రీతిలో డబ్బులు పంచి ఎన్నికల్లో గెలుపొందాలని ఆశించకూడదని రిటైర్డ్ ఆర్మీ జవాన్ నీల చంద్రం అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా పని చేసినప్పుడు ఎంతోమంది రైతుల ఉసురు పోసుకొని అక్రమంగా భూములు లాక్కొని మల్లన్నసగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టారు. ఆ రైతులకు సరైన పరిహారం చెల్లించకుండా హరిగోస పెట్టాడు. ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో రైతు తన ఇంట్లో చితి పేర్చుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెంకటరామిరెడ్డి వలనే జరిగిందన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న నీలం మధు పదవి కోసం బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలోని మారుతూ ముదిరాజ్ బిడ్డని కులం పేరు చెప్పుకొని పదవి ఆకాంక్షతో పోటీ చేస్తున్నారు. రఘునందన్ రావు గత పది సంవత్సరాలుగా బిజెపి పార్టీలోనే ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై ప్రభుత్వంతో పోరాడుతున్నారు. అలాంటి రఘునందన్ రావును పార్లమెంట్ ఎన్నికలలో గెలిపిస్తే మెదక్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటారన్నారు. దేశ రక్షణకు సైనికులు కాపలా ఉంటే ఆ సైనికులకు రక్షణగా మోడీ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అలాంటి మోడీ సర్కార్ ని మరొకసారి అధికారంలోకి తేవడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజాబలంతో గెలిచి పరిపాలన చేపట్టాలి కానీ ధన బలంతో ఎన్నికలలో గెలవద్దన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిని అనుసరించి ఓటర్లకు డబ్బులు పంచి గెలవాలనుకోవడం ప్రజాస్వామ్య పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమంగా న్యాయ నిర్ణేతలు అయినప్పటికీ కొంతమంది బీఆర్ఎస్ నాయకులు ఓట్ల బ్రోకర్లుగా మారి,ఓట్ల కొనుగోలు కార్యక్రమనికి పాల్పడుతున్నారని దీనిని సమాజంలో ఉన్న ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి మేధావి వర్గం ఎక్కడికక్కడ ఖండించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, నాయకులు మహేష్,శ్రీకాంత్,రవి, సాయి కిరణ్ గౌడ్, మహేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్‌లోని సీతారామ, ఉమామహేశ్వరుల కళ్యాణానికి

# గోటి తలంబ్రాలు సిద్ధంచే రామకోటి రామరాజు



**రాయపోల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** గజ్వేల్‌లో జరిగే సీతారామ ఉమామహేశ్వరుల కళ్యాణం కోసం వేలాది భక్తులచే ఒడ్లను ఓలిపించి గోటి తలంబ్రాలుగా సిద్ధం చేపిస్తుంది శ్రీరామకోటి భక్త సమాజం. శుక్రవారం నాడు శేషసాయి మోక్షమందిరంలో గోటి తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ భద్రాచల దేవస్థానంలో జరిగిన సీతారాముల కళ్యాణానికి 150కిలోల గోటి తలంబ్రాలను అందించిన చరిత్ర తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామకోటి సంస్థకు దక్కిందన్నారు. అదే సంకల్పంతో గజ్వేల్ లో జరిగే సీతారాములకు కూడా గోటి తలంబ్రాలు అందిచాలని భక్తుల కోరిక మేరకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల మెట్టయ్య, యెల్లు రాంరెడ్డి, శేషసాయి భక్తబృదం వారు పాల్గొన్నారు.

# వాహనా తనిఖీలు నగదు పట్టివేత



**కోహెడ, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** కోహెడ మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున ఎస్సై తిరుపతి సిబ్బందితో కలిసి వాహనాలను విస్తృత తనిఖీ నిర్వహించగా గుండు వైభవ్, కరీంనగర్ నివాసి, తన వాహనంలో రూ.60,000/- ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకుపోతుండగా తనిఖీలో పట్టుబడడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోహెడ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ.. పోలీస్ కమిషనర్,ఎన్నికల సంఘం ఆదేశానుసారం ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి విస్తృతంగా వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు వారు తెలిపారు. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.సీజ్ చేసిన డబ్బులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీ అధికారులకు అప్పగిస్తామని సూచించారు. అక్కడ డబ్బులకు సంబంధించిన ఆధారాలు చూపించుకుని డబ్బులు రిలీజ్ చేసుకోవచ్చని సూచించారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వాహన తనిఖీలకు సహకరించాలని కోరారు.

# బిజ్జల్‌వాడిలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26** జుక్కల్ మండలంలోని బిజ్జల్‌వాడీ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం, భీం సేనా ఆధ్వర్యంలో గ్రామపెద్దలు, గ్రామస్థులతో కలిసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజ్జల్‌వాడి గ్రామం మొత్తం నీలిరంగుగా మారింది. బిజ్జల్‌వాడీలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘన నివాళులర్పించడమే కాకుండా గ్రామంలోని ప్రధాన వీధులలో అంబేద్కర్, గౌతమబుద్దుని చిత్రపఠాలను అంగరంగ వైభవంగా అలంకరించి శోభాయాత్ర నిర్వహించారు. గ్రామం అంతా జైభీం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపెద్దలు మాధవరావుపటేల్, బాబురావుతో పాటు గౌలేయాదవ్, అంబేద్కర్ యువజన సంఘం, భీంసేనాకు చెందిన గంగారాం, అనిల్, మారుతి, గౌతమ్. సంజయ్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దళితులు సైతం పాల్గొన్నారు.

# మతాలతో ప్రజల మధ్య చిచ్చు రేపుతున్న మోడీ సర్కార్..!

- గత 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మొత్తం లూటీ చేసింది
- రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**కోహెడ, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** మతాలతో ప్రజల మధ్య చిచ్చు రేపుతున్న మోడీ సర్కార్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఇటు రాష్ట్రంలో గత 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లూటీ చేసిందని ధ్వజమెత్తారు.సిద్దిపేట జిల్లా కోహేడ మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్డు షో, కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ, ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 10 ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మొత్తం లూటీ చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చూస్తే గల్లపెట్టల్లో పైసలు లేవని, ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 100 రోజుల్లో అమలు చేశామని ఆయన వెల్లడించారు. ఆగస్ట్ 15 లోపు రైతులకు రెండు లక్షల ఋణ మాఫీ చేస్తామని ఆయన వెల్లడించారు. ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి తప్పకుండా డబల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అయోధ్య లో ఇంకా రామునికి పట్టాభిషేకం జరగక ముందే అందరికీ అక్షింతలు ముట్టినయ అని బండి సంజయ్ అడుగుతున్నాడని, అక్షింతలు ఎప్పుడు వేస్తారు అమ్మ అంటూ మహిళలకు ప్రశ్నించారు.అధికారం పోయాకా కేసీఆర్ కు ప్రజలు గుర్తొచ్చారని, మళ్ళీ అధికారంలోకి వస్తా అని కేసీఆర్ మాట్లాడుతున్నాడు వచ్చి ఏం చేస్తావ్ ఫోన్ ట్యాపింగ్ అక్రమంగా అవినీతి చేస్తావా అని ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం పదేళ్లో దేశానికి, తెలంగాణకు ఏం చేసిందో చెప్పాలన్నారు మంత్రి పొన్న ప్రభాకర్ రెడ్డి. 400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 1200 కు పెంచిం దన్నా రు. ఉప్పులు, పప్పులు నిత్యావసరాల ధరలు భారీగా పెంచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర అందిస్తున్నామన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు పొన్న ప్రభాకర్. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ పొన్నాల ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ కు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు హామీ ఇచ్చారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాక్షస ప్రభుత్వం పై వీర సైనికుల పోరాడి బిఆర్ఎస్ పార్టీని చిత్తు చేశారని, మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న బిజెపి పై పోరాడి బిజెపి ప్రభుత్వాన్ని పాతలంలోకి తొక్కాలని పిలుపునిచ్చారు. తన తండ్రి జగపతిరావు గుండె గోపాలరావు పేట సర్పంచ్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, తమ గ్రామంలో తమ కుటుంబం వేణుగోపాల స్వామి ఆలయానికి స్థలం ఇచ్చి ఉచితంగా గుడి కట్టించిందని అయినప్పటికీ ఒకసారి కూడా ఆ మాట చెప్పి ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. బిజెపి నేతలు రాముడు ఏదో తమ ఒక్కరికే సొంతమైనట్టు, దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేవుణ్ణి అడ్డం పెట్టుకొని ఓట్ల రాజకీయం చేస్తున్న బిజెపిపై రాముడు పగ తీర్చుకుంటాడని, రామరాజ్య స్థాపన కోసం పని చేసే కాంగ్రెస్ కు దేవుడితో పాటు ప్రజల దీవెన కూడా తోడైందనే నమ్మకం వ్యక్తం చేశారు. తెలంగాణలో అధికారంలోకి కొచ్చిన కాంగ్రెస్ మూడు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో 5 గ్యారెంటీలను ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లిందని, ఆగస్టు 15 లోపు రుణమాఫీని కూడా అందించి పరిపూర్ణం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా వ్యవసాయ అధికారి




**ధారూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మోమిన్ కుర్దు గ్రామంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ శుక్రవారంనాడు ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు వినోద్ కుమార్, ఏఈఓ మల్లేష్,గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.